ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 03.07.2025 సమయం.19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఘనా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు.

2. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు జార్ఖండ్ లోని గర్వాలో 2,456 కోట్ల రూపాయల విలువైన రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు.

3. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, కక్ష్య ప్రయోగశాలలో మెదడు-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని నాసా తెలిపింది.

4. అరుణాచల్ ప్రదేశ్ , తూర్పు మధ్యప్రదేశ్ , గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ , నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ సూచించింది.

**EVE PM VISIT-GHANA**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఘనా పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు . నిన్న, ఆయన ఘనా ఉపాధ్యక్షుడు జేన్ నానా ఒపోకు-అగ్యేమాంగ్‌తో కలిసి అక్రలోని క్వామే నిక్రుమా స్మృతివనం సందర్శించారు. ఘనా ప్రజాస్వామ్యం , గౌరవం, సుస్థిరతను ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. డాక్టర్ క్వామే నిక్రుమాకు నివాళులర్పించారు . గ్లోబల్ సౌత్ స్వరానికి విస్తృత మద్దతు కోరుతూ ప్రపంచ వ్యాప్త పరిపాలనలో విశ్వసనీయ సంస్కరణలు రావలసిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు . భారతదేశం G20 దార్శనికత "ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు" నినాదాన్ని ప్రధానమంత్రి ఉటంకించారు.

PM బైట్

అలాగే "సబ్ కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్", నినాదం ఉమ్మడి వృద్ధి, విశ్వాసం , కృషిని స్పష్టం చేస్తుందని నరేంద్రమోదీ చెప్పారు. కాగా, భారత నూతన పార్లమెంట్ ను సందర్శించాలని ఘనా ఎంపీలను ఆహ్వానిస్తూ భారత పార్లమెంట్ లో మూడింట రెండొంతుల స్థానాలను మహిళలకు రిజర్వ్ చేయడం జరిగిందని, కనుక ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ పార్లమెంట్ లో చర్చలను ప్రత్యక్షంగా తిలకించాలని పిలుపునిచ్చారు.

**NSD**

## JHARKHAND: NITIN GADKARI

జార్ఖండ్ పర్యటనలో ఉన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు గర్వాలో 2,456 కోట్ల రూపాయల విలువైన రెండు జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభించారు. రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి కోసం 2 లక్షల కోట్ల రూపాయల విలువైన హైవే ప్రాజెక్టులను అమలు చేస్తామని ప్రకటించారు. రాంచీలో 560 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎలివేటెడ్ కారిడార్‌తో సహా 6,350 కోట్ల రూపాయల విలువైన 11 ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్వాలో జరిగిన బహిరంగ సభలో గడ్కరీ మాట్లాడుతూ... రాష్ట్రంలో 40 వేల కోట్ల

రూపాయల విలువైన జాతీయ రహదారి ప్రాజెక్టులు పూర్తయ్యాయని , 70 వేల కోట్ల రూపాయల విలువైన హైవే ప్రాజెక్టులు అమలులో ఉన్నాయని అన్నారు.

**NSD**

**ULBs – CONFERENCE:**

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఈరోజు హర్యానా, మానేసర్ లోని ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఆటోమొటివ్ టెక్నాలజీలో రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని పట్టణ, స్థానిక సంస్థల ఛైర్ పర్సన్ ల మొదటి జాతీయ స్థాయి సమావేశాన్ని ప్రారంభించారు. "రాజ్యాంగ ప్రజాస్వామ్యం – దేశ నిర్మాణంలో పట్టణ, స్థానిక సంస్థల పాత్ర " అనే ఇతివృత్తంతో రెండు రోజుల పాటు ఈ సమావేశం జరుగుతుంది. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ... పట్టణ, స్థానిక సంస్థలు – ప్రజాస్వామ్యానికి బలమైన మూలస్తంభాల్లో ఒకటిగా ఉన్నాయని, ఈ సమావేశం ఈ సంస్థలను బలోపేతం చేయడం వల్ల ప్రజల అవసరాలు, ఆకాంక్షలు నెరవేర్చడంలో సహాయపడుతుందని అన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఓం బిర్లా అంటూ...

**బైట్ ... ఓం బిర్లా**

**NSD**

**RAJNATH-DAC**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మండలి , దేశీయంగా స్వదేశీ సోర్సింగ్ ద్వారా లక్ష కోట్లకు పైగా విలువైన పది మూలధన సముపార్జన ప్రతిపాదనలను ఆమోదించిం ది. ఆర్మర్డ్ రికవరీ వెహికల్స్ , ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్ , ట్రై-సర్వీసెస్ కోసం ఇంటిగ్రేటెడ్ కామన్ ఇన్వెంటరీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ , సర్ఫేస్-టు-ఎయిర్ క్షిపణుల సేకరణకు ఆమోదం లభించింది. ఈ వాహనాలు పరికరాల కొనుగోళ్లు అధిక చలనశీలత, సమర్థవంతమైన వాయు రక్షణ , మెరుగైన సరఫరా గొలుసు నిర్వహణను అందిస్తాయని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇవి సాయుధ దళాల కార్యాచరణ సంసిద్ధతను

పెంచుతాయని కూడా తెలిపింది.

**NSD**

**AXIOM 4-STUDY**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొలి భారతీయ వ్యోమగామి అయిన భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, కక్ష్య ప్రయోగశాలలో మెదడు-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌ను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. ఆక్సియమ్ స్పేస్ మిషన్- 4 అంతరిక్ష యాత్ర లో భాగమైన శుక్లా, పోలాండ్‌కు చెందిన తోటి వ్యోమగామి స్లావోజ్ ఉజ్నాన్స్కీ-విస్నివ్స్కీ తో కలిసి కొలంబస్ ప్రయోగశాలలో మెదడు-కంప్యూటర్ ఇంటర్‌ఫేస్‌లను అభివృద్ధి చేయడానికి, మెదడు కార్యకలాపాలను రికార్డ్ చేయడానికి నియర్-ఇన్‌ఫ్రారెడ్ టెక్నాలజీని ఉపయోగించి అధ్యయనం చేశారని అమెరికా అంతరిక్ష సంస్థ NASA ఒక బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. లక్నోలో జన్మించిన శుక్లా, అమెరికా, పోలాండ్ , హంగేరీకి చెందిన మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఆక్సియం- 4 మిషన్‌లో భాగంగా ISSలో 14 రోజుల శాస్త్రీయ పరిశోధన యాత్రలో ఉన్నారు.

**NSD**

## AIIMS COVID DEATH

కోవిడ్ వ్యాక్సిన్లకు, ఆకస్మిక గుండె మరణాలకు మధ్య ఎటువంటి సంబంధం లేదని ఢిల్లీ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (AIIMS) ఈరోజు తెలిపింది. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ఎయిమ్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కరణ్ మదన్ మాట్లాడుతూ , కోవిడ్ వ్యాక్సిన్లు బాగా పనిచేస్తూ, మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో, ప్రాణాలను కాపాడంలో ఈ వ్యాక్సిన్లు మాత్రమే దోహదపడ్డాయని అన్నారు.

ఎయిమ్స్ ఢిల్లీలోని కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ రాజీవ్ నారంగ్ , ICMR, AIIMS లు చేసిన అధ్యయనం గురించి వివరించారు. ఈ పరిశోధనలో కోవిడ్ వ్యాక్సిన్లు వేయించుకున్న వారికి ఆకస్మిక గుండె మరణం రావడం చాలా తక్కువని రుజువైందన్నారు.

**NSD**

**IMD WEATHER**

అరుణాచల్ ప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలోని కొన్ని ప్రాంతాల్లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. రాబోయే 6 రోజుల్లో దేశంలోని తూర్పు , మధ్య, వాయువ్య, ఈశాన్య ప్రాంతాలలో తేలికపాటి నుండి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ సూచించింది. సీనియర్ IMD శాస్త్రవేత్త RK జెనామణి ఆకాశవాణికి తెలిపారు.

**NSD**

**MANGO PROMOTION - ABU DHABI**

భారత వ్యవసాయ ఉత్పత్తులు, ముఖ్యంగా మామిడి పండ్ల ప్రపంచవ్యాప్త ఉనికిని పెంపొందించే ప్రయత్నాల్లో భాగంగా వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ అబుదాబిలో మామిడి పండ్ల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం యుఎఇలోని భారత రాయబార కార్యాలయం , లులు గ్రూప్ సహకారంతో జరిగిన ఇన్-స్టోర్ మామిడి పండుగ 'ఇండియన్ మామిడి మానియా 2025' ఉత్సవం సందర్భంగా జరిగింది. అంతర్జాతీయ వినియోగదారులకు , ముఖ్యంగా యుఎఇ , గల్ఫ్ ప్రాంతంలోని భారతీయ ప్రవాసులకు భారత్ లోని అత్యుత్తమ మామిడి రకాలను ప్రదర్శించడమే మామిడి పండ్లకు ప్రచారం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**CRICKET:**

బర్మింగ్‌హామ్‌లో భారత్ - ఇంగ్లాండ్ క్రికెట్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్, రెండో రోజు ఆటలో భారత్ జట్టు నిలకడగా ఆడుతోంది. కడపటి వార్తలు అందే సరికి భారత్ 6 వికెట్లు

కోల్పోయి 472 పరుగులు చేసింది. కెప్టెన్ శుభమన్ గిల్ అజేయ డబుల్ సెంచరీతో, వాషింగ్టన్ సుందర్ 21 పరుగులతో క్రీజ్ లో ఉన్నారు.

**NSD**

## EVE PM VISIT-GHANA WITH V/C

Prime Minister Narendra Modi addressed Ghana's Parliament today-a rare privilege extended to only a few world leaders. This marks his 15th address in foreign legislatures, after record 14 speeches worldwide. Earlier in the day, he visited the Kwame Nkrumah Memorial Park (KNMP) in Accra accompanied by Ghana's Vice President Jane Naana Opoku-Agyemang. He praised Ghana's democracy, dignity, and resilience. He paid homage to Dr. Kwame Nkrumah, quoting,

**[PM Byte]**

"The forces that unite us are intrinsic and greater than the superimposed influences that keep us apart." PM Modi highlighted India's diversity-diverse political landscape [PM byte about 2500 political parties and laughter clip afterwards], 22 official languages, and thousands of dialects-and its demographic dividend powering the world's third-largest startup ecosystem and "pharmacy of the world."

He called for credible reforms in global governance to amplify the Global South's voice and cited India's G20 vision: "One Earth, One Family, One Future." He mentioned Mission LiFE for sustainable living and global initiatives-One World, One Sun, One Grid; One World, One Health; the International Solar Alliance; the International Big Cat Alliance; and the Global Biofuel Alliance. He invited Ghanaian MPs to India's new Parliament, where one-third of seats are reserved for women, urging them to witness debates that define "the world's largest democracy."

He closed with India's mantra:

**[PM Byte]**

"Sabka Saath, Sabka Vikas, Sabka Vishwas, Sabka Prayas," underscoring joint growth, trust, and effort.

## MANGO PROMOTION - ABU DHABI

Commerce and Industry Ministry has organized a Mango Promotion Programme in Abu Dhabi as part of its ongoing efforts to enhance the global presence of Indian agricultural products, particularly mangoes. The

event marked the launch of 'Indian Mango Mania 2025'-a vibrant in-store mango festival held in collaboration with the Embassy of India in the UAE and the Lulu Group. The Ministry said, Mango Promotion Programme aims to showcase India's finest mango varieties to international consumers, especially the large Indian diaspora across the UAE and the Gulf region. Premium Indian mango varieties like Banarasi Langda, Dasheri, Chausa, Amrapali, Malda, and Mallika have been displayed. India had exported over 12 thousand tonnes of mangoes worth 20 million US dollar to the UAE last year.

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Arunachal Pradesh, East Madhya Pradesh, Gujarat, Himachal Pradesh, Nagaland, Manipur, Mizoram, and Tripura today. The weather agency also predicted light to moderate rainfall accompanied with thunderstorms and lightning over the east, central, northwest, and northeast parts of the country during the next 6 days. Talking to Akashvani News, senior IMD Scientist, RK Jenamani said that a red alert has been issued for extremely heavy rainfall over Konkan, Goa, Madhya Maharashtra, East Rajasthan and Karnataka today. He added that an orange alert for heavy rainfall has been issued for Odisha, East Madhya Pradesh, Gujarat and Arunachal Pradesh for the next two days.

**RAJNATH-DAC**

Defence Acquisition Council, under the chairmanship of Defence Minister Rajnath Singh has accorded Acceptance of Necessity for ten capital acquisition proposals amounting to over one lakh crore through indigenous sourcing. The approval was accorded for procurement of Armoured Recovery Vehicles, Electronic Warfare System, Integrated Common Inventory Management System for the Tri-Services and Surface-to-Air Missiles. According to the Defence Ministry, these procurements will provide higher mobility, effective air defence, better supply chain management and augment the operational preparedness of the Armed Forces. The nod was given for procurement of Moored Mines, Mine Counter Measure Vessels, Super Rapid Gun Mount and Submersible Autonomous Vessels. These procurements will enable mitigation of potential risks posed to the Naval and Merchant Vessels.

**AXIOM 4-STUDY**

Indian Air Force Group Captain Shubhanshu Shukla, the first Indian astronaut on the International Space Station, is working to develop a brain-computer interface in the orbital lab. US space agency NASA shared in a blog post that Shukla, who is part of the Axiom Space Mission-4, along with a fellow astronaut Sławosz Uznański-Wiśniewski from Poland partnered together in Columbus laboratory and studied using near-infrared technology to record brain activity for constructing brain-computer interfaces. The experiment called the "Thoughts over Gravity" explored how astronauts can use their brains to control or communicate with computers in space, even in challenging low-gravity conditions. Earlier, Shukla worked in the Destiny laboratory module on ISS to understand how tiny aquatic animals survive numerous harsh climates including microgravity. He also looked at muscle cell stem cultures through a microscope to understand the muscle repair process in weightlessness. Lucknow-born Shukla is on a 14-day scientific expedition on the ISS as part of the Axiom-4 mission, along with three other astronauts from the US, Poland, and Hungary.

**AIIMS COVID DEATH (FOR PARKARMA)**

All India Institute of Medical Sciences (AIIMS) Delhi today said that there is no association found between COVID vaccines and sudden cardiac deaths. Addressing a press conference in New Delhi, Associate Professor of Pulmonary, Critical Care and Sleep Medicine Department in AIIMS Delhi, Dr Karan Madan said, COVID vaccines were effective and played a crucial role in reducing the mortality. He added that during the pandemic, vaccines were the only possible measure to save lives and used on a large number of people, providing a lot of benefits in preventing excess mortality.

Briefing the media, Professor and Head, Department of Cardiology in AIIMS Delhi, Dr Rajiv Narang highlighted the study done by ICMR and AIIMS which found that those who got COVID vaccines were having less risk of sudden cardiac death. He further stated that those who got two doses lowered the odds of unexplained sudden death by 50 percent.

**JHARKHAND: NITIN GADKARI**

Union Minister Nitin Gadkari, inaugurated two National Highway projects worth 2,456 crore rupees in Garhwa today. Mr. Gadkari, who is on

a visit to Jharkhand, also announced that 2 lakh crore rupees worth of highway projects will be implemented in the state, ensuring rapid development. Eleven projects worth 6,350 crore rupees, including a 560 crore rupees elevated corridor in Ranchi, were launched. Addressing the public meeting in Garhwa, Mr. Gadkari said that national highway projects worth 40,000 crore rupees have been completed in the state, highway projects worth 70,000 crore rupees are being implemented, while projects worth 75,000 crore rupees are in the pipeline. He highlighted major corridors like the 38,000 crore rupees Varanasi-Ranchi-Kolkata route and stated the NH network in Jharkhand has expanded from 2,600 kilometers in 2014 to 4,470 kilometers. He reaffirmed the Centre’s commitment to enhancing regional connectivity and economic growth.